# నమస్తే నారద

ప్రతి అక్షరం ప్రజాపక్షం

RNI No. APTEL/2022/84206

జాతీయ దిన పత్రిక

పబ్లిషర్ మరియు ఎడిటర్ మునీంద్రరెడ్డి నాను

సంపుటి : 04 సంచిక : 215 పేజీలు : 4 వెల : 1/-

పబ్లిషర్ ఎడిటర్: మునీంద్రరెడ్డి నాను ఆదివారం, ఆగష్టు 30, 2026








కర్నూల్ /అనంతపురం/ శ్రీసత్యసాయి/నంద్యాల/వైఎస్ఆర్/అన్నమయ్య/తిరుపతి/చిత్తూరు/శ్రీపొట్టిశ్రీరాములునెల్లూరు/ ప్రకాశం/బాపట్ల/గుంటూరు/పల్నాడు/కృష్ణా/ఎన్టీఆర్/పశ్చిమగోదావరి/ఏలూరు/తూర్పు రాయలసీమ/కాకినాడ/విశాఖపట్నం/విజయనగరం/శ్రీకాకుళం


## భారతదేశం ఉగ్రవాద రహిత దేశంగా చేస్తాం

### -ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ ఆగస్టు 29(నమస్తే నారద ) ఉగ్రవాద రహిత ప్రాంతం కోసం భారతదేశ దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశగా తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎస్?సీఓ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన శనివారం ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్ పర్యటనకు బయల్దేరారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లో ఆయన పర్యటించనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో తాష్కెంట్‌లో మోదీ అధికారిక పర్యటన కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారాన్ని మరింత పెంచే అంశాలపై మిర్జియోయెవ్‌తో మోదీ చర్చలు జరపనున్నారు. ఈ మేరకు మోదీ ఓ ప్రకటనను విడుదల చేశారు.

### గాంధీ కేంద్రం, శాస్త్రి మెమోరియల్ సందర్శన

భారత విస్తృత పొరుగు దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడం, మధ్య ఆసియా ప్రాంతంలో సహకారాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల విదేశీ పర్యటనకు బయల్దేరారు. తొలుత ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్ పర్యటనలో భాగంగా ఆయన లాల్‌బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించనున్నారని తెలిపారు. అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మాగాంధీ కేంద్రాన్ని కూడా సందర్శిస్తారని వెల్లడించారు. భారత్– ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు ఈ ప్రదేశాలు ప్రతీకలుగా నిలుస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్', 'యాంగీ ఉజ్బెకిస్థాన్' లక్ష్యాలకు అనుగుణంగా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని భారత్ భావిస్తోందని అన్నారు.

### ఎస్‌సీఓ సదస్సుకు హాజరు

ఉజ్బెకిస్థాన్ పర్యటన అనంతరం మోదీ కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు వెళ్లనున్నారని ప్రకటనలో ప్రేర్కొన్నారు. కిర్గిస్థాన్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ ఆహ్వానం మేరకు అక్కడ జరిగే 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారని తెలిపారు. తన పర్యటన మధ్య ఆసియాలో భారతదేశ వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తుందని, ఈ ప్రాంతంతో నాగరిక సంబంధాలను మరింతగా పెంచుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తన వీడ్కోలు ప్రకటనలో మోదీ, ఈ పర్యటన శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు అనే ఉమ్మడి సాధనను ముందుకు తీసుకెళుతుందని, ఈ విలువలే ప్రపంచంతో భారతదేశ సంబంధాలకు మూలస్తంభాలని అన్నారు.

### ఉగ్రవాదంపై భారత్ వైఖరి

ఎస్‌సీఓ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారని, 2017 నుంచి భారత్ ఈ సంస్థలో చురుకైన, నిర్మాణాత్మక సభ్యదేశంగా కొనసాగుతోందని మోదీ అన్నారు. సదస్సు చివరి రోజు జరిగే ప్లీనరీ సమావేశంలో ప్రధాని ప్రసంగించనున్నారని తెలిపారు. ఎస్‌సీఓ వేదికగా ప్రాంతీయ భద్రత, అనుసంధానం, ఆర్థిక అవకాశాలు, శాంతి, స్థిరత్వానికి సంబంధించిన అంశాలను భారత్ ప్రస్తావించనుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉగ్రవాదం, వేర్పాటువాదం, అతివాదం వంటి సవాళ్లపై సభ్యదేశాలతో కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని మోదీ నొక్కిచెప్పనున్నారని అన్నారు. పొరుగు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వానికి నిరంతరం ముప్పుగా మారుతున్న ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో సమష్టి చర్యలు అవసరమని భారత్ అభిప్రాయపడుతోందని వెల్లడించారు.

### పుతిన్, జిన్‌పింగ్‌తో భేటీలపై ఆసక్తి

ఎస్?సీఓ సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తదితరులు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మోదీ ఇతర దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. ముఖ్యంగా పుతిన్‌తో జరిగే భేటీపై ఆసక్తి నెలకొంది. మధ్య ఆసియా దేశాలతో భారత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి సహకరించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశంగా ఉంది.

## ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడం నేరమే

- వెంటనే FIR నమోదు చేయాలి
- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ ఆగస్టు 29(నమస్తే నారద) కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన వేదికను శుద్ధీకరణ చేసిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఉత్తరాఖండ్?లోని హల్ద్వానీలో జరిగిన ఆ ఘటన నేరమని అన్నారు. ఆ వ్యవహారంపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పలు వ్యాఖ్యలు చేశారుహల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో ఆగస్టు 8వ తేదీన ఖర్గే కాంగ్రెస్ సభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగం అనంతరం ఆగస్టు 10వ తేదీన కొందరు అక్కడ శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఆ ఘటనను ప్రస్తావించిన రాహుల్, శుద్ధీకరణ పేరుతో దళితులను అంటరానివారిగా చూపుతున్నారని విమర్శించారు. శుద్ధీకరణ అనేది అంటరానితనానికి మరో పేరు అంటూ అభిప్రాయపడ్డారు. 'దళితులు తాకకూడని వారు, అపవిత్రులు అన్న భావనను ఇది వ్యక్తం చేస్తోంది. రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. అలాంటి చర్యలు నేరం' అని రాహుల్ అన్నారు.

### 'బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారే'

అయితే ఆ ఘటనలో ఆర్ఎస్ఎస్, బీజేపీకి చెందిన వారే ఉన్నారని, ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్ శుద్ధీకరణ కార్యక్రమాన్ని సమర్థించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'బీజేపీ ఉత్తరాఖండ్ అధ్యక్షుడే శుద్ధీకరణను సమర్థిస్తున్నారు. అదే సమయంలో ప్రధాని మోదీ తాను అన్ని కులాలకు చెందిన వ్యక్తినని చెబుతున్నారు. మరి దళిత నాయకుడికి జరిగిన అవమానంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?' అంటూ ప్రశ్నించారు.ఇక ఆగస్టు 13వ తేదీన రాజ్యసభలో ఆ అంశాన్ని మల్లికార్జున ఖర్గే ప్రస్తావించారని రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఘటనకు పాల్పడిన వారిపై అంటరానితన నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఖర్గే డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ అధ్యక్షుడి తరఫున మేం న్యాయం కోరుతున్నాం. ఉత్తరాఖండ్?లో ఖర్గేకు న్యాయం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనకు న్యాయం జరిగే చూడాలి' అని రాహుల్ అన్నారు.

### 'దళితలను గౌరవించేందుకు బీజేపీ సిద్ధంగా లేదు'

ఘటనను కేవలం ఒక

2లో..

## తలక్రిందులుగా తపస్సు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### - మంత్రి పొంగులేటి



హైదరాబాద్ ఆగస్టు 29(నమస్తే నారద ) ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు.

## ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం - రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

### - సీఎం చంద్రబాబు



విశాఖ 29(నమస్తే నారద ) ప్రతీ ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ దిశగా సంజీవని వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కనెక్టివిటీ పెంచేందుకు కూడా మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలు భారం కాదని.. పిల్లలే మన సంపద అని తెలిపారు. ఈరోజు (శనివారం) అల్లూరి జిల్లా అరకులోయ మండలంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. గన్నెలలో సంజీవిని ప్రాజెక్ట్‌ను, ఆరోగ్య రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. అల్లూరి జిల్లాలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించుకుంటున్నామని తెలిపారు.

**ప్రతీ ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ దిశగా సంజీవని** వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కనెక్టివిటీ పెంచేందుకు కూడా మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలు భారం కాదని.. పిల్లలే మన సంపద అని తెలిపారు. శనివారం అల్లూరి జిల్లా అరకులోయ మండలంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. గన్నెలలో సంజీవిని ప్రాజెక్ట్‌ను, ఆరోగ్య రథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. అల్లూరి జిల్లాలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించుకుంటున్నామని తెలిపారు.

**తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు వైద్యసేవలు..**

ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంజీవని కార్యక్రమం రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఓ గేమ్ చేంజర్‌గా మారుతుందని ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను పెద్ద ఆస్పత్రికి

2లో..

## గత ప్రభుత్వానికి నరకడం తప్ప... నాటే ఆలోచనే రాలేదు

### -ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ శ్రీ కొణిదెల నాగ బాబు

- కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి
- భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత
- రావి, వేప మొక్కలు నాటిన



అమరావతి ఆగస్టు 29(నమస్తే నారద )హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ శ్రీ కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి–వేప మొక్కల నాటే కార్యక్రమంలో శ్రీ నాగబాబు , సతీమణి శ్రీమతి పద్మజ కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ నాగబాబు దంపతులు రావి–వేప మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా శ్రీ నాగబాబు మాట్లాడుతూ "భూమాత మనకు పరోక్షంగా జన్మనిచ్చిన తల్లి. మనం పుట్టినప్పటి నుంచి చివరి శ్వాస వరకు అవసరమైన ఆహారం, నీరు, గాలి, నివాసం వంటి ఎన్నో వనరులను భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృతిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయపరుస్తున్నాం. భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం.

**ప్రకృతి పరిరక్షణకు... అశ్వత్థ నారాయణ వివాహం**

భారతీయ సంప్రదాయంలో

2లో..

## క్రీడల అభివృద్ధికి విద్యతో అనుసంధానం చేయాలి

### -రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

- గ్రామీణ స్థాయి నుంచే క్రీడా ప్రతిభను వెలికితీస్తాం...
- రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- గ్రామీణ స్థాయి నుంచి క్రీడా ప్రతిభను వెలికితీస్తాం...
- శాప్ చైర్మన్ రవి నాయుడు





**తిరుపతి, ఆగస్టు 29(నమస్తే నారద)** క్రీడల అభివృద్ధికి విద్యతో అనుసంధానం కల్పించడంతో పాటు క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా స్పోర్ట్స్ కోటాను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.శనివారం ఉదయం స్థానిక ఎస్.వి యూనివర్సిటీ ఆడిటోరియం నందు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్ షిప్ 2026 ముగింపు కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర క్రీడలు మరియు రవాణా శాఖ మంత్రి ఎం. రాం ప్రసాద్, రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి రవీంద్ర, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్.పి. ఎల్.సుబ్బ రాయుడు, శాప్ ఎం.డి భరణి, తిరుపతి ఎం.ఎల్.ఎ ఆరణి శ్రీనివాసులు, సర్వేపల్లి శాసన సభ్యులు సోమి రెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, శాప్ డైరెక్టర్లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ.. ప్రస్తుత తరం పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ తల్లిదండ్రులు చదువుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. చదువు–క్రీడలను సమన్వయం చేస్తే పిల్లల భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రోత్సాహకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరుగుతుందని తెలిపారు. తాను కూడా వాలీబాల్ క్రీడాకారుడినని, జిల్లా స్థాయిలో ఆడినట్లు గుర్తుచేశారు. ప్రతి హైస్కూల్‌లో అందుబాటులో ఉన్న స్థలాన్ని వినియోగించుకుని రన్నింగ్ ట్రాక్, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులు, ప్రభుత్వ స్థలాలను పరిరక్షించి అవసరమైన చోట వాకింగ్, రన్నింగ్ ట్రాక్‌లుగా అభివృద్ధి చేయాలని

2లో..

# పిల్లలను క్రీడలవైపు ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది

## - సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి







తిరుపతి ఆగస్టు 29(నమస్తే నారద ) అద్భుతంగా సాగిన అమరావతి చాంఫియన్ షిప్ అని విద్యార్థుల్లోకి క్రీడాప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు దోహదం అని మైదానాలకు దూరమై షుగర్ కోరల్లో చిక్కుతున్న బాల్యం అని పిల్లలను క్రీడలవైపు ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని క్రీడారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు అని రాజధాని అమరావతిలో అంతర్జాతీయ స్థాయి క్రీడా మైదానాలు అని అమరావతి ఛాంపియన్ షిప్ ను విజయవంతం చేసిన రవినాయుడికి ప్రత్యేక అభినందనలు అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగి అమరావతి ఛాంపియన్ షిఫ్ -2026 ముగింపు కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్ షిప్ క్రీడాపోటీలను రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో నిర్వహించడం సంతోషం వుంది అని వేలాది మంది క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ఈ టోర్నీని విజయవంతం చేసిన ఘనత శాప్ చైర్మన్ రవి నాయుడిదే అని అన్నారు నేను 1996లో క్రీడాశాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 8 రకాల క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశాం అని గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఒక్కో నియోజకవర్గానికి 150 కిట్లు అందించాం అని అన్నారు 2003లో హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ఆఫ్రో ఏసియన్ గేమ్స్ జీవితాంతం గుర్తుండిపోతాయి అని 96 దేశాలు, 2400 మంది క్రీడాకారులు, క్రీడాంశాలతో 180 ఈవెంట్లు నిర్వహించి చంద్రబాబు నాయుడు బ్రాండ్ చూపించారు..అప్పట్లో నేను, అయ్యన్నపాత్రుడు కూడా మంత్రులుగా ఉన్నాం అని అన్నారు ఇప్పుడు అమరావతిలోనూ ఒలింపిక్స్ నిర్వహించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్టేడియాలు నిర్వహించే సన్నాహాల్లో ఉన్నారు అని ఈ రోజు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఈనాడు పత్రికలో రాసిన ఎడిటోరియల్ చదివాను అని నేను మరణించినప్పుడు మిగిలిన ప్రపంచమంతా దు:ఖిస్తుంది..భారతీయులు మాత్రం నా కోసం ఒక్క కన్నీటి చుక్క రాల్చరు,,,అంటూ ధ్యాన్ చంద్ చివరిదశలో భాదపడినట్టు అందులో పేర్కొన్నారు అని ఒకటి, రెండు తప్ప మిగిలిన ఆటలను పట్టించుకోకపోవడం, క్రీడా సంస్కృతిని చీత్కరించడమే ఆయన ఆవేదనకు కారణం అని అన్నారు చక్కగా చదువుకోకుండా ఆటలు ఎందుకు దండగ అని చాలా మంది తల్లిదండ్రులు కూడా పిల్లలను నిరుత్సాహపరుస్తున్నారు అని ఇండియా డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ నివేదిక ప్రకారం శారీరక వ్యాయామం లేక చిన్నారుల్లో షుగర్ లెవల్స్ అసాధారణంగా పెరిగిపోతున్నాయి అని అన్నారు ప్రతి ఐదుగురు చిన్నారుల్లో ఒకరు షుగర్ ముప్పు ముంగిట్లో ఉన్నారు అని పిల్లలను మైదానాల్లోకి పంపకపోతే రాబోయే రోజుల్లో షుగర్ తో పాటు ఊబకాయం సమస్య పెరిగిపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు అని మితిమీరిన గారాబం కారణంగా జంక్ ఫుడ్ తినడంతో పాటు డిజిటల్ స్క్రీన్లకు పరిమితమైపోతూ పసిబిడ్డలు శారీరక, మానసిక సమస్యలకు గురవుతున్నారు అని చాలా ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో క్రీడామైదానాలు లేకపోవడం చూస్తున్నాం..బిడ్డలు స్కూలు, ట్యూషన్, ఖాళీ దొరికితే ఫోన్, టీవీలకు పరిమితమవుతున్నారు అని అన్నారు ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలను చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమిచ్చేలా ప్రోత్సహించాలి అని పెద్దలు ప్రోత్సహిస్తే ప్రతి బిడ్డలోనూ ఒక టాలెంట్ ఉంటుంది...ఆ ప్రతిభకు పదును పెట్టాలి అని అన్నారు మా సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 8 ఏళ్ల చేవూరు భవిష్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాప్రతిభ చాటారు అని ఇటీవల బెల్జియంలో జరిగిన పోటీల్లో రోలర్ స్కేటింగ్ లో 4 బంగారు, 2 రజత పతకాలు గెలుచుకుని ప్రపంచ ఛాంపియన్ గా నిలిచాడు అని అన్నారు యూరప్ దేశాల్లో ఉచితంగా విద్యతో పాటు క్రీడాశిక్షణ పొందే అవకాశాన్ని అందుకున్నాడు అని అన్నారు అమరావతి ఛాంఫియన్ షిప్ లో భాగస్వాములైన క్రీడాకారులందరికీ ఉజ్వల భవిష్యత్ ఉండాలి...ఒలిపింక్స్ స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఇటీవల బెల్జియంలో జరిగిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 8 ఏళ్ల చిన్నారి చేవూరు భవిష్ రెడ్డికి అమరావతి ఛాంఫియన్ షిప్ వేదికపై ప్రత్యేక సత్కారం చేసారు ఈకార్యక్రమములో శాప్ చైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో పాటు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి ఇన్ చార్జి జేబీ శ్రీనివాస్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సుగుణమ్మ, నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు



నెల్లూరు ఆగస్టు 29(నమస్తే నారద ) ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు జిల్లాలో బుచ్చిరెడ్డిపాలెం పరిధిలో శుక్రవారం హోటళ్లు, దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ ఆకస్మిక తనిఖీలలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు మరియు FSSAI నిబంధనలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా పరిశుభ్రత ప్రమాణాలు సరిగా పాటించని 7 ఆహార సంస్థలకు నోటీసులు జారీ చేశారు.అలాగే, ఆహార తయారీ ప్రదేశాల్లో పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం మరియు ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన 5 సంస్థలపై కేసులు నమోదు చేశారు.తనిఖీల సమయంలో కొన్ని సంస్థల్లో గుర్తించిన కృత్రిమ రంగులు కలిపిన చికెన్, పాడైపోయిన చికెన్ , హాఫ్ బాయిల్డ్ చపాతి , పరోటాలను పాడై పోయిన కాలిఫ్లవర్ 5 కేజీలు మరియు వినియోగానికి అనర్హమైన ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ధ్వంసం చేసినారు. పల్చటి పాలిథిన్ కవర్లలో వేడి వండిన పదార్ధాలు పోసి వినియోగదారులకు అమ్ముచున్నారు. అటువంటి పల్చని పాలిథిన్ కవర్లను వాడకూడదని 15 కేజీల ఆహార పదార్థాలను కట్టిఉంచిన వాటిని ధ్వంసం చేసినారు. షాపు యజమానులకు 120 మైక్రాన్ల పై బడిన కవర్లను మాత్రమే వాడాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా బుచ్చిరెడ్డిపాళెం లో హోటళ్లు, దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మరియు ఇతర ఆహార సంస్థలపై ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఆహార వ్యాపారులు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ, నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగదారులకు అందించాలని సూచించారు.. ప్రతి షాపు నందు యఫ్ యస్ యస్ ఏ లైసెన్సు వ్యాపార సంస్థ నందు గోడకు ఉంచాలి.. స్టాల్, హోటల్ పరిసరాలు ఒ వంట గది పరిశుభ్రంగా ఉండాలి, కిచెన్ ప్రతిరోజు శుభ్రపరచుకోవాలి, బొద్దింకలు ఇతర క్రిమి కీటకాలు లేకుండా వారానికి ఒకసారి పేస్ట్ కంట్రోల్ వారితో క్లీన్ చేయించుకుని, సర్టిఫికెట్స్ తీసి ఫైలింగ్ చేసుకొని ఉంచుకోవాలి. అదేవిధముగా ప్రతి సంవత్సరము వంట గదిని పూర్తిగా పెయింట్ చేయించుకొనవలసినదిగా ఆదేశించారు.. చట్నీ, కారం వంటివి ఫ్రిడ్జ్ లో పెట్టారాదు. ఫ్రెష్ గా అప్పటికప్పుడు చేసుకోవాలి. పాడైపోయిన కాలీఫ్లవర్ వాడరాదు. రంగులు వాడరాదు. అజినమోటో వాడరాదు. హోటల్ నందు డ్రింకింగ్ వాటర్ పరిశుభ్రంగా ఉండాలి ఆ పాత్రను ప్రతిరోజు శుభ్రపరుచుకోవాలి.. చపాతీ, పరోట ప్యాకెట్స్ బ్రాండెడ్ వి వాడాలి. ఆఫ్ బాయిల్ చేసి పెట్టరాదు. అప్పటికప్పుడు చేసి ఇవ్వాలి.. డ్రింకింగ్ వాటర్ స్టోర్ చేయు ట్యాంక్స్ క్లీన్ చేసుకోవాలి.రా మెటీరియల్ (కిరాణా సరుకులు వంటివి)లూస్ గా గాలిలో ఉంచకుండా, కంటైనర్ లో మూతతో ఉంచాలి.. ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ -ఫిఫో - మొదట వచ్చిన స్టాకు ముందుగా అమ్మాలి.. ఫస్ట్ ఎక్సపైరి ఫస్ట్ అవుట్ - ఫిఫో - ఎక్స్పైరీ డేట్ అయిపోయే వస్తువులు ముందుగా అమ్మాలి.. ఫ్రిడ్జ్ పరిశుభ్రంగా ఉంచాలి వారానికి ఒక సారి డిఫ్రాస్ట్ చేయాలి.. వారానికి ఒకసారి డీప్ క్లీనింగ్ ప్రోగ్రాం పెట్టుకోవాలి. బిరియాని, టమాటా రైస్, లెమన్ రైస్,పుదీనా రైస్, గోబీ వంటి వాటిలో రంగులు వాడరాదు.. వంట నూనె - రెండుసార్లకు మించి డీప్ ఫ్రై చేసి వాడరాదు. రి యుజ్డ్ కుకింగ్ ఆయిల్ (రుకో ) ని కొనేవారికి అమ్మి వేయాలి. ఫుడ్ 60శీ వేడిగా ఉండేలా ఎలక్ట్రిక్ పరికరాలు వాడాలి. చల్లబడిపోయిన ఆహారం అమ్మ రాదు.ఆహారమును వడ్డించు వారు హెడ్ కాప్స్ , హ్యాండ్ గ్లవ్స్ , యాప్రాన్స్ ఉండాలి.. ఫుడ్ ట్రే నందు మరియు ఫుడ్ పైన కవర్ చేయుటకు న్యూస్ పేపర్ ను వాడరాదు, బటర్ పేపర్ మాత్రమే వాడవలెను.. తయారైన ఆహార పదార్థాలను దుమ్ము దూళి పడునట్లు ఏవిధమైన గ్లాసు బాక్సు లేకుండా ఉంచరాదు.ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ జి. వెంకటేశ్వర రావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసరు డా. డి. నీరజ యం. ప్రణుతి ఫ్లోరా పాల్గొన్నారు. అందరూ వ్యాపారులు పైన తెలిపిన సూచనలను పాటించవలెను. లేనిచో తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకొంటాము అని అన్నారు

## నందమూరి హరికృష్ణ కు ఘన నివాళులు

### - పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు



**పిడుగురాళ్ల** :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నాల్గవ కుమారుడు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కూటమి నాయకులు నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## విజయసాయిరెడ్డి సంచలన బహిరంగ లేఖ

“వైసీపీ కోటరీ నన్ను నమ్మకద్రోహి అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తోంది” అంటూ మాజీ వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి బహిరంగ లేఖ విడుదల చేశారు.జగన్‌కు తాను ఎప్పుడూ నమ్మకద్రోహం చేయలేదని, నమ్మకద్రోహమే తన రక్తంలో ఉంటే ఎప్పుడో పార్టీ మారిపోయేవాడినని ఆయన పేర్కొన్నారు.

జగన్‌గారికి నమ్మకస్తుడిననే కారణంతోనే అనేక కేసుల్లో తనను నిందితుడిగా చేర్చారని తెలిపారు.2020 తర్వాత తనపై పార్టీలో క్రమంగా కుట్రలు, అవమానాలు పెరిగాయని విజయసాయిరెడ్డి ఆరోపించారు. తనను ఉత్తరాంధ్ర బాధ్యతల నుంచి తప్పించడంతో పాటు కోర్ కమిటీ నుంచి కూడా తొలగించారని పేర్కొన్నారు.“నేను ఎప్పుడూ కోటరీలో లేను. జగన్‌గారి దృష్టిలో నా మాటకు ఉన్న విలువను 2020 నుంచి అంచెలంచెలుగా తగ్గించింది ఎవరు?” అని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో సజ్జల రామకృష్ణారెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించారని విజయసాయిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మంత్రులకు సైతం జగన్‌ను కలవకుండా అడ్డుకున్నది సజ్జలేనని ఆరోపించారు.పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు సజ్జల ఆధ్వర్యంలో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనిపై కార్యకర్తలు, జగన్ అభిమానులు ఆలోచించాలని ఆయన కోరారు.తాను పార్టీకి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసి ఇప్పుడు వేరే పార్టీ పెడుతున్నానని విజయసాయిరెడ్డి తన లేఖలో వెల్లడించారు.కాగా, ఈ బహిరంగ లేఖలో విజయసాయిరెడ్డి వైసీపీ అంతర్గత వ్యవహారాలు, తనపై జరిగిన అవమానాలు, సజ్జల పాత్రపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పేదరికంతో మహిళ మృతి

- దహన సంస్కరాలు నిర్వహించిన పోలీసులు
- కొంపల్లి లోని అండర్ కన్స్ట్రక్షన్ బ్రిడ్జి కింద మృతురాలు అనిత భర్త పేరు చిన్న



**కుత్బుల్లాపూర్** నితిళిజీఎజీఎజీట కి చెందిన వారు ఇక్కడే బ్రిడ్జి కింద ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవారు అయితే గత కొంతకాలంగా మృతురాలు యొక్క ఆరోగ్య పరిస్థితి బాలేక ఆమెకు పసిరికలు వచ్చినవి అట్టి మహిళను ఆసుపత్రి చూపించే పరిస్థితి స్తోమత లేకపోవడంతో మృతురాలు ఈరోజు ఉదయం చనిపోవడం జరిగింది ఇట్టి విషయం తన భర్త అటుగా వెళ్లే వారి కి తెలపగా వారు 112 డైల్ చేయగా పేట్ బషీరాబాద్ పోలీస్ వారు వెళ్లి చూడగా అతనికి దహన సంస్కారాలు చేసే స్తోమత లేదని తెలిసింది , ఇట్టి విషయం ఇన్స్పెక్టర్ విజయ వర్ధన్ కి తెలుసుకొని తన సొంత ఖర్చులతో అట్టి మహిళకు దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది.

# నార్సింగిలో హిట్ అండ్ రన్

- బైక్ లను డీ కొట్టిన గుర్తు తెలియని వాహనం
- బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడు స్పాట్ డెడ్



**రంగారెడ్డి** నార్సింగిలో వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఒక బైకును ఢీకొంది. ఘటనలో బైకు పై ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మితిమీరిన వేగంతో బైక్ డీ కొట్టి ఆపకుండా వాహనం పారిపోయింది. బైక్ ను కొట్టిన వెంటనే అదుపుతప్పి ఫుట్పాత్ పై పడి యువకుడు ప్రాణాలు విడిచాడు. మృతుడు గోల్కొండకు చెందిన మహమ్మద్ అబ్దుల్ సమద్ గా గుర్తించారు. ఫస్ట్ క్లబ్ లో డెలివరీ బాయ్ గా పని చేస్తున్నాడు. నార్సింగి నుండి గండిపేట వైపు డెలివరీ తీసుకొని వెళ్తుండగా ప్రమాదం జరిగింది. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఉన్న సిసి టీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు.

## బద్వేల్ ఆర్టీసీ బస్సులో లక్ష పదివేల రూపాయల చోరీ



**కడప** అట్లూరు మండలం ఆకుతోటపల్లె గ్రామానికి చెందిన అరవ శారదమ్మ అట్లూరు క్రాస్ రోడ్డు లో బద్వేల్ ఆర్టీసీ బస్సులో బస్టాండ్ కు చేరుకునే లోపే డబ్బు మాయం అయింది. బద్వేలు లో బ్యాంకు లో ఉన్న బంగారం విడిపించేందుకు తన బ్యాగులో మూడు లక్షల రూపాయలతో శారదమ్మబయలుదేరింది. తన భర్తతో కలిసి బద్వేల్ అర్బన్ పోలీసులు ఆశ్రయించింది.

## ప్రొద్దుటూరు పోలీసుల మెగా రక్తదాన శిబిరం



భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జన్మదినం సందర్భంగా గౌరవ కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథన్ ఉత్తరాలు మేరకు ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ అయిన విభు కృష్ణ ప్రొద్దుటూరు పట్టణంలో గల రోటరీ క్లబ్ వారు సౌజన్యంతో పోలీస్ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో ప్రొద్దుటూరు ఏఎస్పీ గారు స్వయంగా రక్తదానం చేయడం జరిగింది. అలాగే ఒకటవ పట్టణ సీఐ కొండారెడ్డి, ట్రాఫిక్ సిఐ భాస్కర్, వన్ టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి,టూ టౌన్ ఎస్ఐ రాఘవేంద్ర రెడ్డి,రాజుపాలెం ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి మరియు 27 మంది పొద్దుటూరు సబ్ డివిజన్ సిబ్బంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాఖ గారు మాట్లాడుతూ భారతదేశంలో చాలామంది రోగులు ముఖ్యంగా తల సేమియా వ్యాధిగ్రస్తులు తగిన రక్తం అందక ఇబ్బందులు పడుతున్నారని, రక్తదానం చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని చాలామంది రకరకాల సమస్యలతో ఇబ్బంది పడే వారి పట్ల రక్తదానం అనేది చాలా ఉపయోగకరమని చెప్పడమైనది. అలాగే ప్రొద్దుటూరు ప్రజలను రక్తదానం చేసి రోగులకు బాసట గా నిలబడాలని ఆకాంక్షించడమైనది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి రోటరీ క్లబ్ సభ్యులకు, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్లు మరియు సిబ్బందికి, ఈ కార్యక్రమాన్ని కవర్ చేసినటువంటి మీడియా సిబ్బందికి యాఖ విభుకృష్ణ గారు ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది.

### నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేసి

# కన్విక్షన్ రేటు పెంచాలి



నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేసి కన్విక్షన్ రేటు పెంచాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన కోర్ట్ లైజన్ ఆఫీసర్లు, కానిస్టేబుళ్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.పోక్సో తదితర తీవ్రమైన కేసుల్లో బాధితులకు త్వరతగతిన న్యాయం జరిగేవిధంగా భరోసా కల్పించాలని, పెండింగ్ వారెంట్లను తక్షణమే అమలు చేయాలని స్పష్టం చేశారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు జాతీయ అవార్డు సాధించిన ‘సీఎంఎస్’ యాప్‌ను వందశాతం వినియోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు.సిఎంఎస్ యాప్‌ను రూపొందించి జిల్లా పోలీసు శాఖకు జాతీయ గుర్తింపు తెచ్చిన ఎస్పీ కి అందరూ కలిసి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సమీక్ష లో సీఎంఎస్ ఇన్స్పెక్టర్ జె. ప్రసాద్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వానికి నరకడం తప్ప... నాటే ఆలోచనే రాలేదు

- కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి
- భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత
- ప్రకృతి, ఆధ్యాత్మికతల అద్భుత సమ్మేళనం "అశ్వత్థ నారాయణ వివాహం"
- అరణ్యారామంలో రావి?వేప మొక్కలు నాటిన  నాగబాబు దంపతులు
- ప్రకృతి సంరక్షణలో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలి
- రావి, వేప మొక్కలు నాటిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్  కొణిదెల నాగబాబు



అమరావతి : హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి?వేప మొక్కల నాటే కార్యక్రమంలో నాగబాబు , సతీమణి శ్రీపద్మజ కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగబాబు దంపతులు రావి వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు గారు మాట్లాడుతూ "భూమాత మనకు పరోక్షంగా జన్మనిచ్చిన తల్లి. మనం పుట్టినప్పటి నుంచి చివరి శ్వాస వరకు అవసరమైన ఆహారం, నీరు, గాలి, నివాసం వంటి ఎన్నో వనరులను భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృతిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయపరుస్తున్నాం. భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం. ప్రకృతి పరిరక్షణకు... అశ్వత్థ నారాయణ వివాహంభారతీయ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అశ్వత్థ నారాయణ వివాహం సంప్రదాయం ప్రకృతి, ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీక. రావి, వేప చెట్లను ఒకే గుంతలో నాటే ఈ సంప్రదాయంలో రావి చెట్టును విష్ణుమూర్తికి, వేప చెట్టును లక్ష్మీదేవికి ప్రతీకలుగా భావించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఇచ్చిన విశిష్ట స్థానం. రావి, వేప చెట్లు కలిసి పెరగడం ద్వారా పచ్చని పరిసరాల ఏర్పాటుకు, స్వచ్ఛమైన వాతావరణానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది. ఈ చెట్లు దాదాపు 250 జీవరాశులకు ఆవాసంగా మారి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆ ఆలోచనే మమ్మల్ని కలిపింది  ఏదైనా మంచి పని మొదలుపెట్టే ముందు మొక్క నాటడం నా అలవాటు. ప్రకృతిని ప్రేమించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి  పవన్ కళ్యాణ్ కి, నాకూ ఒకే రకమైన ఆలోచనలు ఉన్నాయి. నిన్న ముఖ్యమంత్రి ని కలిసినప్పుడు పర్యావరణంపై ఆయనకున్న నిబద్ధత నాకు స్పష్టంగా తెలిసింది.

రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉమ్మడి సంకల్పమే మమ్మల్ని ఇలా ఒకే వేదికపైకి తెచ్చింది. గత ప్రభుత్వంలోని వారికి చెట్లను నరకడమే తప్ప, నాటాలనే ఆలోచనే వాళ్లకు రాలేదు. ఏ కార్యక్రమం చేసినా అడ్డువచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కెన్యా వంటి దేశాలే అడవులకు, వన్యప్రాణులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరి జ్ఞానానికి పురిటిగడ్డ అయిన మన భారతదేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వల్లూరు (యస్జిటి) ఉపాధ్యాయుడు ప్రభాకర్ నియామకంపై తక్షణమే విచారణ జరపాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్



**కౌతాళం** మండలంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం నందు ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు  ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మండల అధ్యక్షుడు అనుమేష్ మాట్లాడుతూ. వల్లూరు గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో  యస్ జి టీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ నియామకంపై తక్షణమే ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని ఎంఈఓ లేకపోవడంతో డిటిపి శాంతరాజు కు వినతి పత్రం అందజేశారు.  మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద జరిగిన నియామకాల్లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయని, ప్రభాకర్ తప్పుడు డాక్యుమెంట్లు సమర్పించి అక్రమంగా ఉద్యోగం సాధించారనడాని  ఆరోపించారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి, నిజాయితీగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ రకమైన అక్రమాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడా కోటా పేరుతో నకిలీ ధృవపత్రాలను సృష్టించి ఉద్యోగాలు పొందడం చట్టరీత్యా నేరమని, ఇది మెగా డీఎస్సీ పారదర్శకతకే పెద్ద మచ్చగా మారిందని పేర్కొన్నారు. వల్లూరు  ఉపాధ్యాయుడు ప్రభాకర్ సమర్పించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో పాటు అన్ని డాక్యుమెంట్లపై విద్యాశాఖ, ప్రత్యేక  శాఖలచే విచారణ కమిటీ (విజిలెన్స్ విచారణ) వేయాలి.తప్పుడు పత్రాలతో ఉద్యోగం పొందినట్లు తేలితే సదరు ఉపాధ్యాయుడిని తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించి, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.స్పోర్ట్స్ కోటాలో జరిగిన అన్ని నియామకాలను తిరిగి రీ-వెరిఫికేషన్ చేసి, అర్హులైన నిజమైన క్రీడాకారులకు మాత్రమే ఉద్యోగాలు కేటాయించాలి.తక్షణమే విద్యాశాఖ ఉన్నతాధికారులు మరియు జిల్లా యంత్రాంగం స్పందించి ప్రభాకర్ పై నిష్పాశపాతంగా విచారణ జరపకపోతే, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హుసేని,లింగ,ఈరన్న,నబి,నాగేష్ తదితరులు పాల్గొన్నారు


## మారేడుమిల్లిలో 1/70 చట్టం బేఖాతరు..

- అనుమతులు లేకుండా రిసార్ట్స్ నిర్మాణాల దందా

**మారేడుమిల్లి మండలం.** గిరిజనుల భూములకు రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని మారేడుమిల్లిలో తుంగలో తొక్కుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు ఎలాంటి శాశ్వత కట్టడాలు కట్టకూడదన్న నిబంధన ఉన్నా, పర్యాటకం ముసుగులో రిసార్ట్స్ పేరుతో భారీ కాంక్రీట్ భవనాలు వెలిసిపోతున్నాయి.

**1/70 చట్టం ఏం చెబుతోంది**  ఏపీ షెడ్యూల్డ్ ఏరియా ల్యాండ్ ట్రాన్స్ ఫర్ రెగ్యులేషన్ 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీలో గిరిజన భూమిని గిరిజనేతరులకు అమ్మడం, బదలాయించడం, లీజుకు ఇవ్వడం పూర్తిగా నిషేధం. ఒకవేళ లీజు తీసుకున్నా వ్యవసాయానికి మాత్రమే తీసుకోవాలి, శాశ్వత నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ ఇక్కడ ఆ చట్టానికి పూర్తి విరుద్ధంగా రెండు మూడు అంతస్తుల భవనాలు, స్విమ్మింగ్ పూల్స్, కాటేజీలు కట్టేస్తున్నారు.అనుమతులు శూన్యంఏజెన్సీలో ఏదైనా కట్టడం కట్టాలంటే ముందుగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ, అటవీ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి. అసలు ఈ రిసార్ట్స్ కు పంచాయతీ లేఅవుట్ అప్రూవల్ గానీ, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ గానీ లేనే లేదని సమాచారం. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఈ నిర్మాణాలన్నీ 1/70 చట్టం ప్రకారం చట్టవిరుద్ధమే.

**బినామీల తెర వెనుక దందా** అధికారుల కళ్లుగప్పేందుకు గిరిజనుల పేరు మీద భూమి ఉన్నట్లు




చూపి, వెనుక నుంచి గిరిజనేతరులు పెట్టుబడులు పెట్టి రిసార్ట్స్ కడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కాగితాలపై లీజు వ్యవసాయానికే అని రాసుకుని, క్షేత్రంలో మాత్రం లక్షలు వసూలు చేసే రిసార్ట్స్ నడుపుతున్నారు. దీనివల్ల అసలు భూమి హక్కుదారులైన గిరిజనులకు నెలకు 5 వేలో, 10 వేలో ఇచ్చి మోసం చేస్తున్నారు.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్** అనుమతులు లేకుండా, 1/70 చట్టాన్ని ఉల్లంఘించి కట్టిన అక్రమ రిసార్ట్స్ ను వెంటనే సీజ్ చేసి కూల్చివేయాలని, భూములను తిరిగి గిరిజనులకు అప్పగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నాయి.

## మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**సిద్దిపేట** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ల్యాబ్ టెక్నిషియన్స్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ లీవ్ లో ఉన్నట్లు తెలపగా లీవ్ లెటర్లు చెక్ చేశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని మెడికల్ పరికరాలు ఎక్కువ మొత్తంలో పెట్టుకోవాలని, గ్రామీణ ప్రాంతాలు కావున సీజనల్ వ్యాధులకు ఇతరత్ర వ్యాధులకు సంబంధించి మెడిసిన్ అన్నియు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి అత్యంత జాగ్రత్తగా, ఓపికగా మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్యం అందిస్తున్నారని భరోసా కల్పించాలని ఆదేశించారు.మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బందికి వరకు సమయపాలన పాటించాలని ఆదేశించారు. పై అధికారి అనుమతి లేనిదే సెలవు తీసుకుంటే జీతంలో కోత తప్పదని హెచ్చరించారు.

# ఆరోగ్యం

## భళా.. బాపట్ల బ్లాక్ రైస్!

బీపీటీ 2841 రకం నల్ల బియ్యం వంగడాన్ని బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రోగనిరోధక శక్తిని పెంపొందించే యాంటీ ఆక్సిడెంట్లతో పాటు ఐరన్, జింక్ వంటి సూక్ష్మపోషకాలను పుష్కలంగా కలిగి ఉండటం.. పంట పడిపోకుండా ఉండటం, చీడపీడలను తట్టుకోవటం, ఎకరానికి 30-35 బస్తాల దిగుబడినివ్వటం దీని ప్రత్యేకతలు. రైతుల పొలాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా వరుసగా మూడేళ్లు సత్ఫలితాలు వచ్చాయి. సేంద్రియ/ప్రకృతి సేద్యానికి అనువైన ఈ విశిష్ట వంగడం అధికారిక విడుదలకు సిద్ధమవుతోంది. ఆరోగ్యకరమైన ఆహారం గురించి వినియోగదారుల్లో ఇటీవల అవగాహన పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి పెరగడం వలన పోషకాలు కలిగిన ఆహార పదార్థాల వాడకం పెరిగింది.

సేంద్రియ ఆహారోత్పత్తులపై కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నందున నలుపు, ఎరుపు దేశవాళీ వరి రకాల సాగు, వాడకం క్రమక్రమంగా పెరుగుతోంది. కోతకు ముందు పడిపోవటం, దిగుబడులు తక్కువగా ఉండటం వంటి సమస్యలను తట్టుకునే సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పూర్వరంగంలో బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ఎకరానికి 30-35 బస్తాల దిగుబడినిచ్చే బీపీటీ 2841 బ్లాక్  రైస్ వంగడాన్ని అభివృద్ధి చేయటం విశేషం.

**130-140 రోజుల పంట** యం.టి.యు. 7029, ఐ.ఆర్.జి.సి. 18195, యం.టి.యు. 1081 అనే రకాల సంకరం ద్వారా బీపీటీ 2841 సన్న రకం బ్లాక్ రైస్ వంగడాన్ని శాస్త్రవేత్తలు రూపొందించారు. డా. బి. కృష్ణవేణి, డా. డి. సందీప్ రాజా, డా. సి.వి. రామారావు, డా. వై. సునీత, డా. కె.ఎ. మృదుల ఈ వంగడాన్ని అభివృద్ధి చేశారు. 2019-20 ఖరీఫ్ సీజను నుంచి రైతు క్షేత్రాల్లో మినీ కిట్ పరీక్షల నిర్వహణకు అనుమతి పొందింది.దీని పంట కాలం 130-140 రోజులు. ఈ రకం దాదాపు 110 సెం.మీ. ఎత్తు పెరుగుతుంది. పడిపోదు. దోమపోటు, అగ్గి తెగుళ్లను కొంత వరకు తట్టుకుంటుంది. మధ్యస్త సన్న రకం. వెయ్యి గింజల బరువు సుమారు 14-14.5 గ్రాములు. పైపొట్టును మాత్రమే తొలగించినప్పుడు (దంపుడు బియ్యం) 76.6% రికవరీనిస్తుంది. పాలీష్ చేస్తే 66% రికవరీనిస్తుంది. దంపుడు బియ్యం తింటే దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. పాలీష్ చేస్తే పై పొరలలోని నలుపు రంగులో ఉండే అంథోసైనిన్ తవుడులోకి వెళ్లి పోతుంది.

**ఎకరానికి 35 బస్తాల దిగుబడి**  బీపీటీ 2841 రకం నారును 20"15 సె.మీ. దూరంలో నాటుకుంటే హెక్టారుకు 6 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. అయితే, పిలక చేసే సామర్థ్యం తక్కువ కాబట్టి 15"15 సెం.మీ. దూరంలో నాటుకుంటే (ఎకరానికి 20-25 కిలోల విత్తనం అవసరం) మంచిదని, ఇలా చేస్తే ఎకరానికి 35 బస్తాల (హెక్టారుకు 6.5 టన్నుల) వరకు దిగుబడి సాధించవచ్చని రైతుల అనుభవాల్లో తేలిందని బాపట్ల ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త, చెప్పారు.

**రోగనిరోధక శక్తే కీలకం** బీపీటీ 2841 సన్న వరి బియ్యం రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఈ బియ్యం పైపొర నలుపు రంగులో ఉంటుంది. బియ్యానికి పై పొరలలోని నలుపు రంగు ఆంథోసైనిన్ అనే పదార్థం వల్ల వస్తుంది.

మామూలుగా మనం రోజూ ఆహారంగీ తీసుకునే వరి రకాలతో పోల్చినప్పుడు నలుపు, ఊదా, ఎరుపు రంగు పై పొరగా కలిగినటువంటి వరి రకాలలో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ పరిమాణంలో ఉంటాయి.నలుపు రంగు బియ్యం పై పొరలలో ఉండే దట్టమైన నలుపు రంగునిచ్చే ఆంథోసైనిన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, సూపర్ ఫుడ్‌గా పిలవబడే బ్లూబెర్రీస్, బ్లాక్ బెర్రీస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లతో సమానమైన పోషక విలువలను కలిగి ఉన్నట్లు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. బీపీటీ 5204తో పోల్చితే యాంటీ ఆక్సిడెంట్లు బీపీటీ 2841 బ్లాక్ రైస్‌లో 3-4 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. పాలీష్ చేయని బీపీటీ 2841 దంపుడు బియ్యంలో వంద గ్రాములకు 90.52 మిల్లీ గ్రాముల ఫినాలిక్ పదార్థాలు, వంద గ్రాములకు 110.52 మిల్లీ గ్రాముల యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఉన్నట్లు కోత బాపట్లలోని అనంతర సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం ప్రయోగశాల పరీక్షల్లో వెల్లడైంది.5% పాలీష్ చేసిన బీపీటీ 2841 నల్ల బియ్యంలో కూడా వంద గ్రాములకు 90.19 మిల్లీ గ్రాముల యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఉన్నట్లు తేలింది. అదే విధంగా, పై పొట్టు మాత్రమే తొలగించిన ముడి బియ్యంలో 11.02%, పాలీష్ బియ్యంలో 6.3% మాంసకృత్తులున్నాయి. సూక్ష్మపోషకాలైన జింక్, ఇనుప ధాతువులు కూడా బీపీటీ 2841లో ఎక్కువ పరిమాణంలో ఉండటం విశేషం.

## సులువులైన చిట్కాలతో చాక్లెట్ సమోసా-అంజీర్ హల్వా



కావలసినవి: మైదా పిండి – 1 కప్పు, పంచదార పొడి  5 టేబుల్ స్పూన్లు, నెయ్యి  2 టేబుల్ స్పూన్లు, డార్క్ చాక్లెట్ పౌడర్ 1 కప్పు, పిస్తా ముక్కలు  1 టేబుల్ స్పూన్పంచదార పాకం అభిరుచిని బట్టి (అప్పటికప్పుడు కావాల్సినంత పంచదార, నీళ్లు పోసుకుని స్టవ్ మీద పెట్టుకోవాలి), నీళ్లు  సరిపడాతయారీ: ముందుగా ఒక బౌల్‌లో మైదాపిండి, నెయ్యి, 4 టేబుల్ స్పూన్ల పంచదార పొడి, నీళ్లు పోసుకుని బాగా కలిపి.. కొద్దికొద్దిగా నీళ్లు కలుపుకుంటూ చపాతీ ముద్దలా చేసుకుని ఓ పావు గంట పాటు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.ఈ సమయంలో ఒక బౌల్ తీసుకుని అందులో చాక్లెట్ పౌడర్, పంచదార పౌడర్, పిస్తా ముక్కలు వేసుకుని అటు ఇటుగా కలిపి.. పక్కన పెట్టుకోవాలి. పావు గంట తర్వాత ఫ్రిజ్‌లోంచి మైదా ముద్దను తీసి.. చిన్న చిన్న పూరీల్లా చేసుకుని.. ప్రతి పూరీలో కొంత చాక్లెట్ మిశ్రమం పెట్టుకుని సమోసాలా చుట్టుకోవాలి. అనంతరం రెండు స్టవ్‌లు ఆన్ చేసుకుని.. ఒకవైపు నూనె కళాయి, మరోవైపు పంచదార పాకం ఉన్న కళాయి పెట్టుకుని సమోసాలను నూనెలో దోరగా వేయించి.. వెంటనే పాకంలో వేసి తీసుకోవాలి. ఒకవేళ పాకంలో వేసుకోవడం ఇష్టం లేకుంటే చాక్లెట్ సాస్‌ని పైన గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవచ్చు.అంజీర్ హల్వా కావలసినవి: డ్రై అంజీర్  400 గ్రా.(నానబెట్టి, ముక్కలు చేసుకోవాలి) బియ్యప్పిండి/మొక్కజొన్న పిండి 5 టేబుల్ స్పూన్లు(5 టేబుల్ స్పూన్ల నీళ్లనూ జతచేసి బాగా కలుపుకోవాలి), నెయ్యి  9 టేబుల్ స్పూన్లు లేదా అంతకు మించి, పచ్చిపాలు అర కప్పు, పంచదార అభిరుచిని బట్టి, ఫుడ్ కలర్  కొద్దిగా (గ్రీన్ కలర్), యాలకుల పొడి  కొద్దిగా, డ్రై ఫ్రూట్స్ ముక్కలు కొద్దిగా తయారీ: ముందుగా పాన్ లో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసుకుని, వేడి కాగానే.. అందులో బియ్యప్పిండి /మొక్కజొన్నపిండి మిశ్రమం వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి.  పాలు పోసుకుని చిన్న మంటపైన గరిటెతో తిప్పుతూ మరిగించుకోవాలి. తర్వాత ఒక కప్పు పంచదార వేసుకుని కరిగే వరకూ గరిటెతో తిప్పుతూ ఉండాలి. అందులో అంజీర్ ముక్కలు, ఫుడ్ కలర్ వేసుకుని మధ్య మధ్యలో కొద్దికొద్దిగా నెయ్యి వేసుకుంటూ తిప్పుతూ ఉండాలి. దగ్గర పడిన తర్వాత ఒకసారి తీపి సరిపోయిందో లేదో చూసుకుని అవసరమైతే మరికొద్దిగా పంచదార వేసుకుని, మిగిలిన నెయ్యి కూడా వేసుకుని గరిటెతో కలుపుతూ దగ్గర పడే సమయంలో యాలకుల పొడి వేసుకుని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అభిరుచిని బట్టి నచ్చిన డ్రై ఫ్రూట్స్ ముక్కలతో గార్నిష్ చేసుకోవచ్చు లేదా.. నచ్చిన ఫ్లేవర్ ఐస్ క్రీమ్‌తో కలిసి తింటే భలే రుచిగా ఉంటుంది ఈ హల్వా.

## అన్వి... అన్నీ విశేషాలే!



ఏడాదిలోపు పిల్లలు పాకుతూ, పడుతూ లేస్తూ నడవడానికి ప్రయత్నిస్తూ పసి నవ్వులు నవ్వుతారు. వచ్చీరాని మాటలను పలుకుతూ ముద్దు లొలికిస్తుంటారు. "దాదాపు ఈ వయసువారంతా ఇలానే ఉంటారనుకుంటే మీరు పొరపడినట్లే. ప్రతిభకు వయసుతో సంబంధంలేదు. మాలాంటి చిచ్చర పిడుగులు బరిలో దిగితే అచ్చెరువు చెందాల్సిందే" అంటోంది అన్వి విశేష్ అగర్వాల్. రెండున్నరేళ్ల వయసున్న అన్వి తన పెయింటింగ్స్‌తో ఏకంగా గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కింది. రెండేళ్లకే ఈ రికార్డు సాధిస్తే ఇక పెద్దయ్యాక ఇంకెన్ని అద్భుతాలు చేస్తోందో అని అవాక్కయ్యేలా చేస్తోంది చిన్నారి అన్వి. భువనేశ్వర్‌కు చెందిన అన్వి విశేష్ అగర్వాల్  72 చిత్రాలను గీసి అతి చిన్నవయసులో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకుంది. ఎక్కువ సంఖ్యలో పెయింటింగ్స్ వేసిన అతిపిన్న వయస్కురాలుగా నిలిచి లండన్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కించుకుంది. రెండున్నరేళ్ల పాప ఇన్ని రికార్డులు సాధించిందంటే చాలా విచిత్రంగా ఉన్నప్పటికీ ఇది అక్షరాలా నిజం. అన్వి పెయింటింగ్ జర్నీ కేవలం తొమ్మిది నెలల వయసులోనే జరగడం విశేషం. అప్పటినుంచి పెయింటింగ్స్ వేస్తూనే ఉంది."మ్యాగ్నెంట్, పెండులమ్, కలర్స్ ఆన్ వీల్స్, రిఫ్లెక్షన్ ఆర్ట్, హెయిర్ కాంబ్ టెక్చర్, రీ సైక్లింగ్ ఓల్డ్ టాయిస్, హ్యూమన్ స్పైరోగ్రఫీ, దియా స్ప్రే పెయింటింగ్, బబుల్ పెయింటింగ్" వంటి 37 రకాల పెయింటింగ్ టెక్నిక్స్‌ను ఆపోశన పట్టింది. పెయింటింగేగాక పంతొమ్మిది నెలల వయసు నుంచే స్పానిష్ భాషలో మాట్లాడడం ప్రారంభించింది.

42 అక్షర మాల శబ్దాలను స్పష్టంగా పలుకుతూ 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కించుకుంది. అత్యంత అరుదైన చిన్నారులు మాత్రమే ఇవన్నీ చేయగలుగుతారు.అన్నట్లు అన్వి అందర్నీ అబ్బురపరుస్తోంది.

Published by : NANU MUNEENDRA REDDY D.No.5/35, East Street, Gudur-524101, NELLORE DT . (A.P) Printed by : NARADA GRAPHICS D.No.5/35, East Street, Gudur-524101, NELLORE DT . (A.P) Ownedby :NANU MUNEENDRA REDDY D.No.5/35, East Street, Gudur-524101, Tirupati Dist. (A.P) Published at : D.No.5/35, East Street, Gudur-524101, NELLORE DT . (A.P)Editor : NANU MUNEENDRA REDDY D.No.5/35, East Street, Gudur-524101,NELLORE DT . (A.P)